ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



అనంతపురం

జిల్లా వార్తలు

గురువారం 11 సెప్టెంబరు 2025

ఉష్ణోగ్రత బుధవారం గరిష్ఠం : 35.0 కనిష్ఠం : 24.0



సూపర్ సిక్స్ సభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు





సభలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

కరువును తరిమికొడతా..!



ఇది మా విజయం.. మహిళా విజయం..



పవనిజం: సత్తా చాటాం.. సభకు వెళుతున్నాం..

- అనంత అభివృద్ధికి నాదీ హామీ
- బ్లూ ప్రింట్ తయారు చేశా
- డిఫెన్స్, సోలార్, డ్రోన్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తా
- ఇరిగేషన్ ప్రాజెక్టులపై శ్రద్ధ పెడతా
- సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబునాయుడు

ఇది.. సీబీఎన్ మాట..!

అనంతపురం క్రైం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా నుంచి కరువును తరిమికొడతానని, ఇది సీబీఎన్ మాట అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జిల్లా ప్రజలకు అధికారికంగా స్పష్టమైన హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారు చేశానని తెలిపారు. అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. రాయలసీమను ఎనర్జీ సిటీ చేస్తానని ప్రకటించారు. కియ పరిశ్రమతో అనంతకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చానని అన్నారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేయని పనిని వంద రోజుల్లో పూర్తి చేశామని అన్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువను విస్తరించి, కృష్ణా జలాలను కుప్పం వరకూ తీసుకెళ్లామని అన్నారు. అనంతపురం జిల్లాలో సాగునీటి ప్రాజక్టులను పూర్తి చేయడంపై శ్రద్ధ పెడుతామని భరోసా ఇచ్చారు. అనంతపురం నగరంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ (మిగతా 7లో..)

థ్యాంక్యూ అనంతపూర్..!

- సీఎం చంద్రబాబు



అనంతపురం అర్బన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభను బంపర్ హిట్ చేశారు. థ్యాంక్యూ అనంతపూర్' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక శ్రీనగర్ కాలనీ జీఎంఆర్ ఇంద్రప్రస్థ మైదానంలో బుధవారం సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ ముగింపు సమయంలో సీఎం చంద్రబాబు ఆసక్తికరంగా ప్రసంగాన్ని ముగించారు. మీ కోసం మేం పనిచేస్తున్నాం.. అన్ని పనులు చేస్తాం. మీరు కూడా సహకరించాలని ప్రజలను సీఎం చంద్రబాబు కోరారు. కూటమి పాలనలో సంక్షేమం సూపర్.... అభివృద్ధి సూపర్‌గా ఉందన్నారు. మళ్లీ వైకుంఠపాళి వద్దు... శాశ్వతంగా కూటమి ఉంటేనే మీ భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు. కలిసి పోటీ చేశాం.. కలిసి గెలిచాం.. కలిసి పనిచేస్తున్నాం.. ప్రజల దీవెనలతో భవిష్యత్‌లోనూ కూటమే గెలవాలని ఆకాంక్షించారు. అన్నింటా సూపర్ హిట్ చేద్దాం.. దేశంలోనే సూపర్ హిట్ చేద్దామన్నారు. దీంతో సభా ప్రాంగణంలోని ప్రజలంతా చేతులు ఊపుతూ, కేరింతలు కొట్టారు.

సూపర్ చాన్స్..!

మూడు పార్టీల అధ్యక్షుల తొలి పలుకులు

తర్వాత ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు మాట్లాడే అవకాశం

వేదికపై ఉమ్మడి జిల్లా నేతల హైస్పీడ్ స్పీచ్‌లు

7

సూపర్ హిట్టే కదా..?

- సూపర్ సిక్స్ పథకాల అమలుపై సీఎం
- ప్రజలను ప్రశ్నించి చప్పట్లు కొట్టించిన చంద్రబాబు

6

పది రోజుల శ్రమ..!

- అనంతలో తిష్టవేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణ

అనంతపురం అర్బన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు పది రోజులపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, జిల్లా యంత్రాంగం శ్రమించింది. అనంతపురంలోని శ్రీనగర్ కాలనీలో 50 ఎకరాల్లో సూపర్ సిక్స్-సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లకు భూమిపూజ చేసిన నాటి నుంచి ముగిసేదాకా పది మందికిపైగా మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు అనంతలో తిష్ట వేసి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. వేదిక ఏర్పాటుతోపాటు వీవీఐపీలు, వీఐపీలు, ఇతర ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక బ్యారికేడ్లను ఏర్పాటు చేయించారు.

కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణ

సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్ పర్యవేక్షించారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులను సమన్వయం చేసుకుంటూ బహిరంగ సభ ఏర్పాట్లతోపాటు సీఎం, డిప్యూటీ సీఎంల హెలీప్యాడ్ పనులు పూర్తి చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులతోపాటు ప్రతి రోజు కలెక్టర్, ఎస్పీ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు.

జనాన్ని తరలించేలా..

అనంతపురంలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తూనే.. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో జన సమీకరణకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. తద్వారా సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరయ్యేలా చొరవ చూపారు. అన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకులు ఇంటింటికీ వెళ్లి బహిరంగ సభకు జనాన్ని ఆహ్వానించారు. మహిళలకు బొట్టు పెట్టి మరీ ఆహ్వానించారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభకు హాజరయ్యే ప్రజలకు భోజన సదుపాయం కల్పించారు. సభకు హాజరైన మహిళలు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఊహించని రీతిలో అనంతతోపాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభకు లక్షలాది మంది జనం హాజరయ్యారు.



టైమంటే టైమే..!

షెడ్యూల్ సమయానికి సీఎం, డీసీఎం రాక

అనంతపురం రూరల్, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): సాధారణంగా ప్రజాతినిధులు కార్యక్రమాలకు చెప్పిన సమయం కంటే పది పదిహేను నిమిషాలు ఆలస్యంగా రావడం చూస్తుంటం. కానీ బుధవారం జరిగిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభకు టైమ్ అంటే టైమే అన్నట్లుగా కరెక్ట్ టైంకు చేరుకున్నారు. ఉపముఖ్యంత్రి పవన్‌కల్యాణ్ షెడ్యూల్ మేరకు మధ్యాహ్నం 2.03నిమిషాలకు బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. 2.05నిమిషాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెలీప్యాడ్‌లలో దిగారు. వీరికి మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, జనసేన, టీడీపీ నాయకులు, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి 2.11గంటలకు సభా ప్రాంగణానికి బయలు దేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో 4.45గంటలకు హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో సీఎం, డిప్యూటీ సీఎం మాట్లాడారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు.

సమ్మోహనరాగం

- టైటిల్ సాంగ్‌కు అద్భుత స్పందన

ఆ క్షణాలు.. సభాప్రాంగణంలో ఉన్న లక్షలాది మంది ప్రజలను సమ్మోహితులను చేశాయి. కూర్చున్న వాళ్లను సైతం లేచి, గంతులేసేలా చేశాయి. సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభా వేదికపైకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వస్తున్నప్పుడు, తిరిగి వెళ్తున్నప్పుడు వేసిన టైటిల్ సాంగ్ సభికులను ఉర్రూతలూగించింది. ఆ సాంగ్ వినిపించిన క్షణాల్లో ప్రజలు ఉత్సాహంతో గంతులు వేశారు. *'జనగణమన మంగళ దాయకుడా.... ఘనమగుచరితల నాయకుడా... పలు తరముల మము పరిపాలించర స్వాప్నికుడా..'*



అంటూ సాగిన పాటకు ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. కొందరు యువకులు ఆ పాటకు, ముఖ్యనేతలను చూసేందుకు వేదిక ముందు 50 అడుగుల ఎత్తు ఉన్న ఐరన్ కటౌట్లు ఎక్కారు. పోలీసులు వారించినా దిగకుండా, జెండాలు ఊపుతూ ఉండిపోయారు. సభ ఆరంభం, ఆఖరిలో ఆ పాట లక్షలాది మంది ప్రజలను ఆకట్టుకుంది.

- ఆంధ్రజ్యోతి, అనంతపురం క్రైం

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in

ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు: నం.01) M/s జాబ్ ట్రేడ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని ప్రొప్రయిటర్ జె.మహబూబ్ పీరా, షాప్ నం.3, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్, అనంతపురం-515005, నం.02) శ్రీ జె.మహబూబ్ పీరా, తండ్రి జె.నబీ రసూల్, 18-757-ఎ, నీరుగంటి స్ట్రీట్, అనంతపురం-515001, నం.3) శ్రీమతి జె.కరిష్మ, భర్త జె.మహబూబ్ పీరా, 18-757-ఎ, నీరుగంటి స్ట్రీట్, అనంతపురం-515001, నం.4) శ్రీ జె.నబీ రసూల్, తండ్రి జె. చిన్న ఫక్రుద్దీన్, 18-757-ఎ, నీరుగంటి స్ట్రీట్, అనంతపురం-515001, నం. 5) శ్రీమతి ముంతాజ్ బేగం, భర్త జె.నబీ రసూల్, 18-757-ఎ, నీరుగంటి స్ట్రీట్, అనంతపురం-515001 నుండి 06-06-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి 05-06-2025 నాటికి రూ. 2,55,49,177/- (రూపాయలు రెండు కోట్ల యాభై ఐదు లక్షల నలభై తొమ్మిది వేల ఒక వంద డెబ్బై ఏడు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక: ROI 15.50% వంతున మొత్తం రూ.7,41,000/- ఋణసౌకర్యం కొరకు కోఆబ్లిగెంట్స్‌గా ఉన్నట్టి మీలోని నంబర్లు 2 మరియు 3 కొరకు మరియు హామీదారులుగా ఉన్న మీలోని నంబర్లు 2 నుండి 5 కొరకు ప్రొప్రయిటర్ గా మీలోని నం.2 ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతున్న మీలోని నం.1 ద్వారా అభ్యర్థించబడిన విధంగా ఆర్థిక సహాయం (FITL-ADHOC: 501912090015771) తేది 04.09.2020 మా 179-అనంతపురం శాఖ కూడా పొడిగించబడింది. అది 29.12.2020న NPAగా వర్గీకరించబడినది మరియు అది 05.06.2025 నాటికి మిగులు బకాయి రూ.16,09,819/- (రూపాయలు పదహారు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల పందొమ్మిది మాత్రమే) ప్లస్ చెల్లింపు తేది వరకు 06.06.2025 నుండి చార్జ్ చేయబడే నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు తదుపరి వడ్డీతో చెల్లించాల్సి ఉంది.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-A : (శ్రీమతి ముంతాజ్ బేగం భర్త జె.నబీ రసూల్‌కు చెందిన ఆస్తి)

అనంతపురం R.D & S.R.D లో గల అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ పరిధులలో గల భూమి మరియు భవనం యావత్తు మరియు ఆస్తి వివరాలు దిగువ ఇవ్వబడినవి. ఐటమ్ నం.1: వార్డ్-ఓల్డ్: 12, న్యూ: 12, ప్రస్తుతం: 18, T.S నం.2091/2 పైకి, ప్లాట్ నం.1, డి.నం.18-760. సరిహద్దులు: తూర్పు: ఎస్.అబ్దుల్ ఖాదర్ ప్లాట్, పశ్చిమం: సందు, ఉత్తరం: జి.ఇమామ్ సాహెబ్ ఇల్లు, దక్షిణం: ప్లాట్ నం.12, కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 19 అడుగులు లేదా 5.79 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 43 1/2 అడుగులు లేదా 12.26 మీటర్లు, 91.83 చ.గజాలు. ప్లింత్ ఏరియా : 1.90 సెంట్లు=826.50 చ.అ.లు, ప్లింత్ ఏరియా అంతస్తు వారీగా-గ్రౌండ్ ఫ్లోర్ -760 చ.అ.లు, మొదటి అంతస్తు-760 చ.అ.లు, రెండవ అంతస్తు-760 చ.అ.లు.

రిజర్వు ధర: రూ. 50,00,000/-

(రూపాయలు యాభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
06-10-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ, 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జన్నా ఐరన్ మార్ట్ ఎదురుగా, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001 టెలిఫోన్ నం.08554-279777, సెల్ నం. 9396643830

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ, 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జన్నా ఐరన్ మార్ట్ ఎదురుగా, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకపు తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08554-279777, సెల్ నం. 9396643830లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెటును అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 09.09.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

సత్యసాయి శత జయంతికి రైళ్లు

- ఎస్ఎస్‌పీఎన్ స్టేషన్‌లో కొన్నింటి నిలుపుదల
- వేరే మార్గంలో వెళ్లేవి ఈ స్టేషన్ మీదుగా మళ్లింపు



గుంతకల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం (ఎస్ఎస్‌పీఎన్) రైల్వే స్టేషన్‌లో తాత్కాలికంగా నిలపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మరికొన్ని రైళ్లను ఆ స్టేషన్ మీదుగా మళ్లిస్తామని రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. నవంబరు నెలలో వీటిని ఎస్ఎస్‌పీఎన్‌లో రెండు రెండు నిమిషాలు ఆపుతామని తెలిపారు. యశ్వంతపూర్-లక్నో ఎక్స్‌ప్రెస్‌ను (22683) నవంబరు 17వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును(22684) 13వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ నిలుపుతారు. యశ్వంతపూర్-కోర్బా ఎక్స్‌ప్రెస్‌ను (12251) 14వ తేదీ నుంచి 28 వరకూ, భగత్‌కీ కోఠీ-బెంగళూరు(16534) ఎక్స్‌ప్రెస్‌ను 16 నుంచి 30 వరకూ, అజ్మీర్-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌ను 17 నుంచి 24వ తేదీ వరకూ ఆపుతారు. బెంగళూరు-గ్వాలియర్ ఎక్స్‌ప్రెస్ (11085) 16 నుంచి 30వ తేదీ వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలు (11086) 14 నుంచి 28వ తేదీ వరకూ స్టాపింగ్ ఉంటుంది. యశ్వంతపూర్-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (15024) 13 నుంచి 27 వరకూ, యశ్వంతపూర్-పూరి (22884) ఎక్స్‌ప్రెస్ 15 నుంచి 29వ తేదీ వరకూ, కోయంబత్తూరు-హజ్రత్ (మిగతా 7లో..)

డీఎస్సీలో మరో ట్విస్ట్..!

- ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్
- మహిళా అభ్యర్థుల సర్టిఫికెట్లపై తిరకాసు
- 20 మందికి పెళ్లయినా తండ్రిపేరునే పత్రాలు
- భర్త పేరు మీద కావాలంటూ విద్యాశాఖ ఆదేశాలు



అనంతపురం విద్య, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ నియామకాల ప్రక్రియలో మరో వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అందులో ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) సర్టిఫికెట్ల విషయంలో కొత్త తిరకాసు వచ్చి పడింది. ఇప్పటి వరకు ఎంపిక జాబితాలో ఉండి కాల్ లెటర్ వచ్చిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనలో కేవలం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఉందా లేదా అని పరిశీలించి ఓకే చేశారు. కొందరు ఆస్తులు, భూములు ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ అధికారులతో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు తెచ్చుకున్నారని ఆధారాలతో మిగిలిన అభ్యర్థులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన సీరియస్‌గా తీసుకొని.. వాటిని రీవెరిఫికేషన్ చేయించాలని ఆదేశించారు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఐదుగురి అభ్యర్థులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జారీ చేసిన ఆయా మండలాల రెవెన్యూ అధికారులకు పంపి వాటిని పరిశీలించి మళ్లీ నివేదికలు ఇవ్వాలని తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం ఈడబ్లూఎస్ సర్టిఫికెట్లపై రీ వెరిఫికేషన్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు బుధవారం సెలెక్ట్ జాబితాలో ఉన్న వారి సర్టిఫికెట్లు పరిశీలించి సంబంధిత (మిగతా 7లో...)

పటిష్ట భద్రత

- 55 డ్రోన్లు... 400 సీసీ కెమెరాలతో పోలీసు నిఘా
- 28 మంది ఐపీఎస్ అధికారుల పర్యవేక్షణ
- 5,300 మంది సిబ్బంది కేటాయింపు



సభా ప్రాంగణంలోకి వెళ్తున్న వారిని తనిఖీ చేస్తున్న పోలీసులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభకు పోలీసులు పటిష్ట భద్రత కల్పించారు. అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసు అధికారులు పర్యవేక్షించారు. సభా ప్రాంగణంలో తొక్కిసలాట జరగకుండా, నగర పరిధిలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రణాళికను పక్కాగా అమలు చేశారు. సీసీ, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. నాలుగు రోజుల ముందు నుంచే డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.

55 డ్రోన్లతో ప్రత్యేక నిఘా...

సభకు సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాక నేపథ్యంలో పోలీసు శాఖ 55 డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టింది. 400 సీసీ కెమెరాలు వినియోగించారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా రెండు రోజుల ముందే అనంతపురం వచ్చారు. అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్) మధుసూదన్ రెడ్డి, ఆపరేషన్స్ ఐజీపీ శ్రీకాంత్‌తో కలిసి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎనిమిది మంది డీఐజీలతో కలిపి మొత్తం 28 మంది ఐపీఎస్ అధికారులు సభలో భద్రతను పర్యవేక్షించారు. అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి, డీఐజీలు సెంథిల్‌కుమార్, కోయ ప్రవీణ్, గోపీనాథ్ శెట్టి, అమ్మిరెడ్డి, విజయారావు, సత్య ఏసుబాబు, ఫక్కీరప్ప, అన్బురాజన్, ఉమ్మడి జిల్లా ఎస్పీలు జగదీష్, రత్న, మరో నలుగురు ఎస్పీలు, ఏఎస్పీలు పాల్గొన్నారు. ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు మొత్తం 5,300 మంది విధుల్లో పాల్గొన్నారు. సభ ప్రశాంతంగా జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించారు.

నేపాల్‌లో జిల్లా వాసులు

కర్మాండూలోని లాడ్జిలో సురక్షితం

(వివరాలు మెయిన్‌లో)



నేపాల్‌లో ఉన్న ఉమ్మడి జిల్లా వాసులు

జన్మదిన శుభాకాంక్షలు



బి.లోకనాథరెడ్డి

మేనేజింగ్ డైరెక్టర్

పార్వతి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్,

క్యాలిస్టో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్

జననం : 11-09-1987

మా లోకనాథరెడ్డి 38వ జన్మదిన శుభాకాంక్షలతో

అమ్మ : బి.పార్వతి నాన్న : బి.రెడ్డప్పరెడ్డి

తమ్ముడు : బి.రామ్‌నాథరెడ్డి మరదలు : బి.నీతూ

కుమారుడు : KRIYANSH LOK

పెద్దనాన్న : కీ॥శే॥ బి.నారాయణరెడ్డి, Ex-MLA

పెద్దనాన్న : బి.ఎర్రిస్వామిరెడ్డి

చిన్నాన్న : బి.గుర్నాథరెడ్డి, Ex-MLA

పెద్దమ్మలు, పిన్నమ్మలు మరియు అన్నలు, వదినలు, చెల్లెళ్లు, బంధుమిత్రులు

సూపర్ హిట్టే కదా..?

● సూపర్ సిక్స్ పథకాల అమలుపై సీఎం
● ప్రజలను ప్రశ్నించి చప్పట్లు కొట్టించిన చంద్రబాబు

అనంతపురం అర్బన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏం తమ్ముళ్లూ..! మన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్టే కదా అని సీఎం చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ జీఎంఆర్ ఇంద్రప్రస్థ మైదానంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ భారీ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు వినూత్నంగా ప్రసంగించారు. సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును వివరిస్తూ ప్రజలతోనే సూపర్ హిట్ అంటూ చెప్పించారు. ముందుగా.. ఏం తమ్ముళ్లు.. హుషారుగా ఉన్నారా..? ఉంటే గట్టిగా చప్పట్లు కొట్టి చెప్పండి అంటే అందరి చేత చప్పట్లు కొట్టించారు. ఈ సభ రాజకీయాలు, ఓట్ల కోసం కాదని, ప్రస్తుతం ఎన్నికలు కూడా ఏవి లేవని, ఇది బాధ్యత కలిగిన ప్రభుత్వం కావడంతోనే ఇచ్చిన మాటను నెరవేర్చామని చెప్పడానికే అనంతపురానికి వచ్చామన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామని చెప్పేందుకు ఇక్కడు వచ్చామని, మీ ఆశీర్వాదం.. మీ భాగస్వామ్యం కోసమే ఇక్కడికి వచ్చామని పేర్కొన్నారు. ఇంకా ముఖ్యమంత్రి మాటల్లో...



● తమ్ముళ్లు గుర్తుందా? సూపర్ సిక్స్‌పై వాళ్లు ఏమన్నారో, సూపర్ సిక్స్ అంటే అవహేళన చేసి మాట్లాడారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యమన్నారు. పిల్లలందరికి తల్లికి వందనం అంటే ట్రోలింగ్ చేశారు. మెగా డీఎస్సీ అంటే అవదన్నారు. దీపం వెలగదన్నారు. ఉచిత బస్సు.. కదలదన్నారన్నారు. ఇప్పుడు మీరు చెప్పండి ఇవన్నీ నిజం చేశామా.. లేదా ?

● కుటుంబ స్థితిగతులను మార్చేది చదువు అన్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా.. పరిమితులు లేకుండా అందరికి రూ.15వేలు ఇచ్చాం. అందుకే తల్లికి వందనం సూపర్ హిట్ అన్నారు. తాను తల్లికి వందనం అంటే.. సూపర్ హిట్ అని గట్టిగా చెప్పాలని సూచించగా..మహిళలు గట్టిగా చప్పట్లు కొడుతూ సూపర్ హిట్ అని నినదించారు.

● ఫ్రీ బస్సు జెట్ స్పీడుతో దూసుకుపోతోంది. అందుకే స్త్రీ శక్తి సూపర్ హిట్ అని సీఎం అనగా.. మహిళలు చప్పట్లు కొడుతూ మద్దతునిచ్చారు.

● మనకు అన్నం పెట్టేది అన్నదాత. ఆ అన్నదాతకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చామన్నారు. కేంద్రంతో కలిసి మూడు విడతల్లో



రూ.20వేలు ఇస్తామని చెప్పాం. తొలి విడతలో రూ.7వేలు ఇచ్చామన్నారు. 47 లక్షల మంది రైతులకు రూ.3173 కోట్లు బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు వెల్లడించారు.

● దీపం-2 కింద ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇచ్చాం. ప్రతి ఇంటిలో వెలుగులు నింపాం కాబట్టి.. దీపం-2 సూపర్ హిట్ అవునా.. కాదా అంటూ మహిళలను ప్రశ్నించగా వారంతా అవునంటూ చప్పట్లు కొట్టారు.

● యువగళం పాదయాత్రలో 20 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్నాం. ఏడాదిలో మెగా డీఎస్సీ ద్వారా 16347 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఒక్క రూపాయి అవినీతి లేదు. మెరిట్ ప్రకారం ఇచ్చాం.. ఇది ఎన్డీయే కమిట్‌మెట్ అన్నారు. యువత మేలుకో.. మీ భవిష్యత్‌ను బంగారు భవిష్యత్ చేసే బాధ్యత మాదన్నారు. అందుకే యువ గళం సూపర్ హిట్ అనగానే.. యువత కేరింతలు కొట్టింది.

● భారత దేశంలో అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం.. సంక్షేమ పండుగ.. మనం ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం. ప్రతి నెలా ఒకటో తేదీన 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఇప్పటిదాకా రూ.45 వేల కోట్లు పంపిణీ చేశామని.. ఇది సూపర్ హిట్ అన్నారు.

● దసరా రోజున ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర కింద రూ.15వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. సంతోషమేనా? అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో చెప్పాం.. ఎన్ని కష్టాలు వచ్చినా చేస్తామని వెల్లడించారు.

● సంక్షేమం, అభివృద్ధితో ముందుకు వెళుతున్నాం. ఈ పరిస్థితుల్లో వైసీపీ ఉనికి కోల్పోతోంది. అందుకే ఫేక్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా.. పార్టీ ఆఫీస్‌లో కూర్చొని సోషల్ మీడియా ఆఫీస్‌లు పెట్టారు. సిద్ధం అని ఎగిరిపడ్డారు... అసెంబ్లీకి రండి.. చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాజకీయాల్లో ఓనామాలు తెలియవాళ్లు.. ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రతిపక్ష హోదా నేను ఇచ్చేది కాదని.. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇచ్చేదన్నారు.

● ప్రధాని నరేంద్రమోదీ దసరా కానుక ఇస్తున్నారు. పన్నులన్నీ తగ్గిస్తున్నారు. వస్తువులు మీకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. పన్నుల తగ్గింపు మంచి నిర్ణయమన్నారు. మంచి నిర్ణయం అని చప్పట్లు కొట్టి సంఘీభావం తెలపాలని చెప్పగా.. అందరూ చప్పట్లు కొట్టారు.

మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

అనంతలో ఇలాంటి సభ.. అదృష్టం
కూటమి ఎమ్మెల్యేలు, నేతల హర్షం

అనంతపురం విద్య, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ప్రస్తుతం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉమ్మడి అనంత జిల్లా నేతలు పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన సూపర్‌సిక్స్. సూపర్‌హిట్ సభలో ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని పేర్కొన్నారు. మాట నిలబెట్టుకునే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. అనంతలో సూపర్‌సిక్స్. సూపర్‌హిట్ పేరుతో ఇంతపెద్ద సభ నిర్వహించుకోవడం మన అదృష్టం అన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే వైసీపీ ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తోందని, వాటిని తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

● మాట నిలబెట్టుకునే నేత చంద్రన్న



సైకో సీఎం జగన్ వల్ల రైతులతో పాటు అన్ని వర్గాలు ఎన్నో ఇబ్బందులు పడ్డాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ప్రధానంగా మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. మాట నిలబెట్టుకునే నాయకుడు మన చంద్రన్న. అందుకే ఈరోజు రాయలసీమ రతనాలసీమగా మారబోతోంది.

- పరిటాల సునీత, ఎమ్మెల్యే, రాప్తాడు

● చంద్రబాబు ముందుచూపు వల్లే ఫలాలు



తాగు, సాగునీటికి టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అడుగులు వేస్తే.. ఆ ప్రణాళికలను చంద్రబాబు అమలు చేయడం వల్లనే ఫలాలు పొంది రాయలసీమ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. రాయలసీమ నీటి ప్రాజెక్టుల కోసం రూ.12,441 కోట్లు ఖర్చు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏడాదిలోనే 80 శాతం అమలు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి జగన్ వరకు కరువుకు ఆలవాలమైన సీమను ఓట్ల కోసమే వాడుకున్నారు.

-కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే, రాయదుర్గం

● కదిరిలో గొడ్డలి కొని బాబాయిని చంపించారు..



కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రతిష్టను ప్రపంచానికి చాటిచెప్పడానికి మేం చూస్తున్నాం. ఇలాంటి పుణ్యక్షేత్రమైన కదిరిలో గొడ్డలికొని సొంత బాబాయిని చంపించిన దుర్మార్గుడు జగన్. కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ.25లక్షల ఆరోగ్య బీమా తీసుకువచ్చాం. వైసీపీ ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చింది. ఇపుడు అదే వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు గుర్తించాలి.

- కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెల్యే, కదిరి

● నా జన్మలో మరుపురాని సభ



కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చింది. ఈ నేపథ్యంలోనే అనంత నియోజకవర్గంలో సూపర్‌సిక్స్. సూపర్ హిట్ పేరుతో ఇంత పెద్దఎత్తున సభ నిర్వహించుకోవడం నా జన్మలో మరిచిపోలేనిది. అనంత నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

-దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, ఎమ్మెల్యే, అనంతపురం

● రహదారుల రూపురేఖలు మార్చాం



వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్లు అధ్వాన్నంగా ఉండేవి. దీంతో వాహనదారులు, ప్రజలు అనేక అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారుల నిర్మాణాలకు రూ. 900 కోట్లు ఖర్చుపెట్టి రూపురేఖలు మార్చాం. హైవేలకు కేంద్రం నిధులు తెచ్చి నిర్మాణాలు చేపడుతున్నాం. ప్రజలు వాస్తవాలను గుర్తించాలి. పనిచేసే కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలి.

-అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెల్యే, కళ్యాణదుర్గం

● దళితుల అభివృద్ధికి ప్రత్యేక కృషి



దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులకు చెందిన 27 పథకాలను రద్దుచేసి తీరని అన్యాయం చేసింది. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దళితుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడిని అందరూ ఆదరించాలి.

-ఎంఎస్ రాజు, ఎమ్మెల్యే, మడకశిర

● ఆ నలుగురితోనే రాష్ట్ర భవిష్యత్తు



రాష్ట్ర భవిష్యత్తుకు ఆ నలుగురు నేతలు మూలస్తంబాలు. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబునాయుడు, జనసేన నేత పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఉన్నారు. ఈ నలుగురి వల్లే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతోంది. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.

-జేసీ అస్మిత్‌రెడ్డి, ఎమ్మెల్యే, తాడిపత్రి

● బడుగులు అంటే చంద్రబాబుకు ఇష్టం



బడుగులు అంటే ముందు నుంచి టీడీపీకి ప్రాణం. ఇపుడు అదే స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగుతున్నారు. అందుకే బడుగుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నారు. రాయలసీమ ఈరోజు కోనసీమలా కనిపిస్తోంది అంటే అది చంద్రబాబు కృషే.

-గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే, గుంతకల్లు

● నమ్మకాన్ని నిలబెట్టుకున్న కూటమి



కూటమిపై నమ్మకం పెట్టుకొని ఎన్నికలలో గెలిపించారు. ఇపుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. మహిళల సంక్షేమం, రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

-బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెల్యే, శింగనమల

● డీఎస్సీ అంటే టీడీపీనే..



విద్యారంగానికి ఆది నుంచి టీడీపీ పెద్దపీట వేస్తోంది. టీచర్ల నియామకాలకు సంబంధించి డీఎస్సీ అంటేనే టీడీపీ గుర్తుకు వస్తుంది. ఇప్పటివరకు 13 డీఎస్సీ నియామకాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చిందంటే విద్య పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది. కూటమి ప్రభుత్వం 16వేలకుపైగా టీచర్ పోస్టులను భర్తీ చేస్తోంది. వైసీపీ హయాంలో అన్ని రంగాలు ధ్వంసమయ్యాయి.

-పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెల్యే, పుట్టపర్తి

● జగన్ పాలనలో సర్వనాశనం



జగన్ పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలను సర్వనాశనం చేశారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి కష్టపడి పనిచేస్తున్నారు. మరోవైపు ప్రజలను ఆదుకోవడం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారు. అనంతలో విజయోత్సవ సభ నిర్వహించడం, విజయవంతం కావడం ఆనందంగా ఉంది.

- వెంకటశివుడు యాదవ్, జిల్లా అధ్యక్షుడు, టీడీపీ

● సమష్టిగా పనిచేస్తున్నాం



రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మా నేత పవన్‌కల్యాణ్ కూటమితో కలిసి పనిచేస్తున్నారు. ఆయన స్ఫూర్తితోనే అభివృద్ధికి కృషి చేస్తున్నాం. జిల్లాలోనూ సమన్వయంతో సమష్టిగా పనిచేస్తున్నాం. హామీల మేరకు పథకాలు అమలు చేయడం సంతోషదాయకం.

- టీసీ వరుణ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, జనసేన

● సమన్వయంతోనే అభివృద్ధి



రాష్ట్రంలో ఆర్థిక సమస్యలతోపాటు అనేక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం ఎంతో అభినందనీయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సాగుతుండడం వల్లనే ఈరోజు రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోంది. ఇదే స్ఫూర్తితోనే కూటమి పార్టీలు ముందుకు సాగుతాయి. ప్రజలు ఆదరించాలి.

-కొనకొండ్ల రాజేష్, జిల్లా అధ్యక్షుడు, బీజేపీ

● ఏ కార్యక్రమమైనా 'అనంత' నుంచే..



అనంత జిల్లాకు ఆది నుంచి ఓ చరిత్ర ఉంది. టీడీపీ ఏ కార్యక్రమం చేపట్టినా ఇక్కడ నుంచి మొదలు పెడుతూ వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి అనంత జిల్లా అంటే అదే ప్రేమ చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సూపర్ సిక్స్. సూపర్‌హిట్ ప్రతిష్ఠాత్మకమైన సభను ఇక్కడ నిర్వహించడం ఆనందదాయకం.

-అంజినప్ప, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, టీడీపీ

ఉరిమే ఉత్సాహం

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 15నెలల కాలంలోనే అమలు చేశామని చెబుతూ బుధవారం అనంతపురంలో కూటమి పార్టీల నాయకులు సూపర్ సిక్స్-సూపర్‌హిట్ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచే కాక వివిధ జిల్లాల నుంచి అశేష సంఖ్యలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. సభా ప్రాంగణంలో, సభ సమీపంలో కార్యకర్తలు ఉత్సాహ దృశ్యాలు కనిపించాయి. అవి ఇలా...

● ఈ దూకుడూ.. సాటెవ్వడూ..



ఆత్మకూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): బారికేడ్లు మా ఉత్సాహాన్ని ఆపలేవు అంటూ కొందరు యువకులు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలోకి దూకారు. లక్షలాదిగా తరలివచ్చిన ప్రజల మధ్య తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు నిర్వాహకులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే ఉరిమే ఉత్సాహంతో వచ్చిన యువత వాటిని దాటుకుంటూ సభా ప్రాంగణంలోకి ప్రవేశించారు.

● దప్పిక తీరేలా..



రాప్తాడు/ఆత్మకూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): లక్షలాదిగా తరలివచ్చిన టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, ప్రజల దాహార్తి తీర్చడానికి మొబైల్ వాహనాల్లో పలువురు వలంటీర్లు తాగునీరు, మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్న వారికి ఇది కాస్త ఉపశమనం కలిగించింది.

● జెండెనక జెండ గట్టి..



అనంతపురం రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): హైదరాబాదు- బెంగళూరు హైవే టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల జెండాలతో నిండిపోయింది. రూరల్ మండలంలోని రాజీవ్ కాలనీ సమీపంలో హెచ్చెల్సీ నుంచి రాప్తాడు సమీపంలోని డాల్ఫిన్ దాబా వరకు జాతీయ రహదారి- 44పై కూటమి పార్టీల జెండాలను ఏర్పాటు చేశారు. హైవేపై రాకపోకలు సాగించేవారికి ఆరు కిలో మీటర్ల మేర జెండాలే కనిపించాయి.

● కలిసి ఎగరేస్తాం..



అనంతపురం రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉరకలెత్తే ఉత్సాహం, ఆకాశమే హద్దు అంటూ బస్సు టాపుపైకి చేరింది. సూపర్‌హిట్ సభకు వచ్చిన కొందరు యువకులు మూడు పార్టీల భారీ జెండాలు చేతబట్టి ఈలలు, కేకలతో పార్టీ కార్యకర్తలను మరింత ఉత్సాహపరిచారు

● సై.. చిందెయ్..



గార్లదిన్నె, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): డప్పు కొడితే తాతైనా చిందేయాల్సిందే అన్నట్లు సూపర్‌హిట్ సభ సాగింది. సభకు హాజరైన అశేష జనవాహినిని ఉత్సాహపరిచేందుకు కొందరు డప్పు మోత మోగించారు. ఈ డప్పు శబ్దానికి అనుగుణంగా ఉరవకొండ నియోజకవర్గం పెద్ద కొట్టాల పల్లికి చెందిన 70ఏళ్ల వృద్ధుడు వన్నూరప్ప టీడీపీ జెండా పట్టుకుని చిందులు వేశాడు.

● ఇక్కడైనా...



శింగనమల: ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్యలు ఇక్కడైనా ఓ కొలిక్కి వస్తాయేమోనని పలువురు అర్జీలు ఇచ్చారు. అనంతపురంలో జరిగినా సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభ వద్ద బుధవారం ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. సభకు వచ్చిన ప్రజలు వివిధ రకాల సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు ఇచ్చారు.

● చంద్రన్న కోసం.. తాతయ్య భుజాలపై..

గార్లదిన్నె/కూడేరు: చంద్రన్నతోనే భవిష్యత్తు బాగుంటుందన్న నమ్మకంతో అనేకమంది తమ పిల్లలతో సూపర్‌హిట్ సభకు బుధవారం వచ్చారు. చంద్రన్న విజనరీ మాటలు తమ బిడ్డలకు ప్రత్యక్షంగా వినిపించాలని వారిని తమ భుజాలపై మోస్తూ కనిపించారు. నార్పలకు చెందిన సుబ్బరాయుడు ఎండను సైతం లెక్క చేయకుండా తన మనవడిని భుజాలపైన ఎత్తుకుని వచ్చాడు. అలాగే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుసికొట్టాలకు చెందిన వృద్ధుడు ఆంజనేయులు తన మనవరాలిని భుజాలపై ఎత్తుకుని సూపర్ సిక్స్ సభకు హాజరయ్యాడు.



కృతజ్ఞతగా ఉంటాం

అనంతపురం వేదికగా నిర్వహించిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ సభకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి అనేకమంది తరలివచ్చారు. ఈ సందర్భంగా కొందరు సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్‌పై తమకున్న అభిమానాన్ని వెల్లడించారు. మరికొందరు ప్రభుత్వ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధిని వివరించి, హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటామని పేర్కొన్నారు.

● [illegible]



రాప్తాడు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): 'ముఖ్యమంత్రి చంద్రబాబంటే నాకెంతో అభిమానం. అందుకే సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభకు వచ్చా' అని కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన 70 ఏళ్ల పైబడిన వృద్ధుడు ఉత్సాహంగా పేర్కొన్నాడు. అనంతపురం నగరంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి వచ్చిన వృద్ధుడిని పలకరించగా చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు గురించి ఎన్నో విషయాలు ఆయన వెల్లడించారు.

● [illegible]



మాకు గ్యాస్ దుడ్లు వచ్చాయ్. కట్టెల పొయ్యి నుంచి గ్యాస్ పొయ్యిపై వంటలు చేయడం అలవాటైంది. మొదట్లో గ్యాస్ అంటే భయంవేసేది. తర్వాత గ్యాస్ అయిపోయిందంటే డబ్బుల కోసం భయపడాల్సి వచ్చింది. చంద్రబాబు ప్రభుత్వం సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి, డబ్బులు ఇస్తూ మాలాంటి పేదలను ఆదుకుంటోంది.

● రూ.4 వేలే ఆసరా: కొండమ్మ, ఎద్దులపల్లి



రూ.నాలుగు వేలే ఆసరా : కొండమ్మ, [illegible] ప్రతినెలా ఇచ్చే పింఛన్ నాలుగు వేల పింఛన్ నాకు ఆసరా. [illegible] ఇబ్బందులు పడుతున్నా. [illegible] చంద్ర

● [illegible] పెరుగుపాలెం



పండుగలకు సరుకులు కొనాలన్నా, [illegible] వెళ్లాలన్నా బస్సు ఎక్కిదిగాల్సిందే. మా ఊరి నుంచి కళ్యాణదుర్గానికి రూ.50 [illegible] రూ.100 [illegible] మా ఊరి నుంచి కళ్యాణదు [illegible] రూ.100ఆదా అవుతున్నాయి. ఈ లెక్కన ఇంకో అవసరాన్ని తీర్చుకోవచ్చు. ఉచిత బస్సు [illegible] కృతజ్ఞతగా ఉంటాం.

● [illegible] వచ్చింది: రాములమ్మ, నరసాపురం



[illegible] కింద డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో [illegible] ఆధార్‌కార్డు అప్‌డేట్ చేయడం లేటైం[illegible] బాగుంటుంది.

● [illegible]



కూటమి ప్రభుత్వం కొలువుదీరడంలో [illegible] ఆయన సిద్ధాంతాలు నచ్చి చాలామంది కూటమి వైపు ముగ్గు [illegible] సేవలందిస్తున్నారు. ఎన్నికల హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారు. [illegible] జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక [illegible]ంతాలు నచ్చి


● [illegible]



[illegible] రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వేదికపైకి రావడంతో కార్యకర్తలు, అభిమానులు కేకలు, ఈలలతో హోరెత్తించారు. స్పీకర్ల కోసం ఏర్పాటు చేసిన టవర్‌పైకి సుమారు 20మందికిపైగా కార్యకర్తలు ఎక్కి హల్‌చల్ చేశారు. వారిని టవర్‌పై నుంచి దింపడానికి నిర్వాహకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

● అదిగో వీరమల్లు..!

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): హెలీకాప్టర్‌లో ఉన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను చూసి ఆయన అభిమానులు ఉప్పొంగిపోయారు. అదిగో వీరమల్లు, ఇదిగో ఓజీ అంటూ కేకలు వేశారు. హెలీకాప్టర్ పైకి ఎగురుతున్న సమయంలో జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు తమ సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీసేందుకు ఎగబడ్డారు.



పైకి ఎగురుతున్న పవన్ కల్యాణ్ హెలీకాప్టర్‌ను సెల్‌ఫోన్‌లో బంధిస్తూ... కేకలు వేస్తున్న కార్యకర్తలు

సూపర్ చాన్స్..!



కూటమితోనే జిల్లాకు పరిశ్రమలు



2019 ఎన్నికల తర్వాత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసింది. 20 ఏళ్ల వెనక్కు తీసుకెళ్లింది. అది చూసిన ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. కూటమి ప్రభుత్వంలోనే హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజక్టుకు రూ.3,850 కోట్లు నిధులు వెచ్చించి నీళ్లు తీసుకొచ్చాం. కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం.

- బీకే పార్థసారథి, ఎంపీ, హిందూపురం

మూడు పార్టీల జిల్లా అధ్యక్షుల తొలి పలుకులు

తర్వాత ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు మాట్లాడే అవకాశం

వేదికపై ఉమ్మడి జిల్లా నేతల హైస్పీడ్ స్పీచ్‌లు

అనంతపురం క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రమంతా తరలి వచ్చినా... కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వందలాది మంది ఎమ్మెల్యేలు, మూడు పార్టీల కీలక నేతలు వచ్చినా... అనంతపురం లీడర్లకే ఆ అవకాశం దక్కింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మూడు పార్టీల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు మాత్రమే సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభలో మాట్లాడేందుకు అవకాశం కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బిజీ షెడ్యూల్ వల్ల వీళ్లకు మాత్రమే అవకాశం కల్పించారు. అందరు నాయకులు రెండు, మూడు నిమిషాలు మాత్రమే ప్రసంగించారు.



వేదికపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, పరిటాల సునీత, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ

తొలిపలుకులు..

కూటమి వేడుక కావడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో మాట్లాడించారు. టీడీపీ అనంత జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ప్రసంగించారు. తర్వాత జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, బీజేపీ అధ్యక్షుడు రాజేష్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ మాట్లాడారు.

మారీచులను తరిమికొడదాం



కూటమి ప్రభుత్వం గెలవడంతో డబుల్ ఇంజన్ సర్కారు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చింది. సంక్షేమంతోపాటు అభివృద్ధిని కూడా సమాంతరంగా పరుగులు పెట్టించింది. ఫీల్‌గుడ్ ప్రభుత్వం నడుస్తోంది. కేంద్రం సహకారంతో పోలవరం, అమరావతికి వేలకోట్ల నిధులు దక్కాయి. ఫేక్ ప్రచారాలతో హిపోక్రసీ గ్యాంగ్ ప్రజలను మభ్యపెడుతోంది. గతంలో రాష్ట్ర వనరులను దోచుకున్న మారీచులను తరిమి తరమికొడదాం.

-సత్యకుమార్ యాదవ్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి

కత్తులు పట్టిన చేతులకు కంప్యూటర్లు ఇచ్చిన చంద్రబాబు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమలోని బీడు భూములను బంగారు భూములు చేశారు. కత్తులు పట్టిన చేతులకు కంప్యూటర్లు ఇచ్చిన నేత. కరువుకు శాశ్వత చిరునామాగా, ముఠాకక్షలు, పెత్తందారీ పోకడలు, వెనుకబాటుతనానికి చిరునామాగా ఉన్న రోజుల్లో సీమకు హంద్రీనీవా ద్వారా నీళ్లు ఇచ్చారు. కరువు రైతు కళ్లలో దైన్యం పోయి.. మీసం మెలేసే ధైర్యం ఇచ్చిన నాయకుడు చంద్రబాబు. సీమకు జలహారతి పట్టిన నాయకుడు. సీమ ప్రజల తల రాతలు మార్చడానికి వచ్చిన నేత చంద్రబాబు.

-పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ మంత్రి


జగన్ పుట్టుకే అబద్ధం



కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని వాటినీ అమలు చేసింది. సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ సభపై జగన్ అబద్ధాలు మాట్లాడుతున్నారు. జగన్ బతుకే అబద్ధం. ఆయన పుట్టుక, చరిత్ర, వైసీపీనే అబద్ధం.

- సవిత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి

కార్గో ఎయిర్‌పోర్టుకు అనుమతి ఇవ్వాలి



జిల్లాలో తొలిసారి ఇలాంటి వేడుక జరగడం ఆనందంగా ఉంది. రాష్ట్రానికి, అనంతపురం జిల్లాకు కూటమి ప్రభుత్వం వల్లే పరిశ్రమలు వచ్చాయి. గండికోట రిజర్వాయర్ నుంచి అప్పర్ లిఫ్టింగ్ ద్వారా శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు, పుట్లూరు, నార్పల మండలాల్లో 35 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు లభించే అవకాశం ఉంది. అందుకు నిధులు మంజూరు చేయాలి. అనంతపురం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం నిధులివ్వాలి. అనంతలో కార్గో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలి.

- అంబికా లక్ష్మీనారాయణ, ఎంపీ, అనంతపురం

కరువును తరిమికొడతా



ఎండను సైతం లెక్కచేయకుండా..

(5వ పేజీ తరువాయి)

సభకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరయ్యారు. లక్షలాదిమంది ప్రజలను ఉద్దేశించి ఆయన సుమారు 50 నిమిషాలు సుదీర్ఘంగా ప్రసంగించారు. రాయలసీమ రాత మార్చడానికి తాగు నీటి ప్రాజెక్టులు ప్రారంభించిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులు టీడీపీ హయాంలో చేపట్టామన్నారు. సీమ పల్లెల్లో ఫ్యాక్షన్ అంతం చేసి, నీళ్లు ఇచ్చిన ఘనత టీడీపీదేనన్నారు. ఈ ఏడాది రాయలసీమలో వర్షాలు పడకున్నా.... అన్ని చెరువులను నింపామని తెలిపారు. ఎన్నికల ముందు... రాయలసీమ సీమ మారుతోందని చెప్పాననీ, అప్పట్లో ఎవరూ నమ్మలేదన్నారు. చరిత్రలో మొదటిసారి సీమలో 52 సీట్లకు 42 సీట్లు కూటమి గెలిచిందన్నారు. భవిష్యత్తులో అన్ని సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో అనంతపురం జిల్లా ఎడారిగా మారే పరిస్థితి ఉండేదన్నారు. డ్రిప్ సిస్టమ్‌ను తీసుకొచ్చి, ప్రాజెక్టులు చేపట్టి ఎడారి ప్రాంతానికి జీవం పోశానని తెలిపారు. జిల్లాకు కియ పరిశ్రమను తీసుకొచ్చి, అనంతను దేశంలో బ్రాండ్‌గా ప్రమోట్ చేశామని పేర్కొన్నారు. పత్తికొండ, జీడిపల్లి, పెన్నహోబిళం, గొల్లపల్లి, చెర్లోపల్లి, అడవిపల్లి, గాజులదిన్నె తదితర ప్రాజక్టులు నీటితో నింపామన్నారు. గండికోట, బ్రహ్మసాగర్, సోమలేరు ప్రాజెక్టులకు సైతం నీళ్లు ఇచ్చామన్నారు. ముందుచూపుతో రాష్ట్రంలో రిజర్వాయర్లను 90 శాతం నింపామని తెలిపారు. రాష్ట్రానికి జలకళ తీసుకొచ్చామనీ, దానిని శాశ్వతం చేస్తానని సీఎం ఉద్ఘాటించారు. సీమలో తిరుపతి, శ్రీశైలం గొప్ప ఆలయాలు ఉన్నాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక ఆలయాలని అభిప్రాయపడ్డారు. నీరు ఇస్తే రాయలసీమ రైతులు రతనాలు పండిస్తారనీ, అందుకే అన్ని ప్రాజెక్టులను నింపామన్నారు. కరువు శాశ్వత నివారణకు కృషి చేస్తాననీ, ఇదే సీబీఎన్ మాట అంటూ భరోసా ఇచ్చారు.

అహంకారం, అవినీతి వద్దు...

మూడు పార్టీల నాయకులు కాలర్ ఎగరేసి తిరగేలా పనిచేస్తున్నామన్నారు. మూడు పార్టీలకు న్యాయం చేయడం తమ ధ్యేయం అన్నారు. అహంకారం, అవినీతి వద్దన్నారు. జెండాలు మోసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మూడు పార్టీల నాయకులు సైతం ఐకమత్యంగా పని చేయాలన్నారు. చివరి శ్వాస వరకూ పేదల అభివృద్ధి కోసమే చిందిస్తామన్నారు. రాముడు తరహా పాలన ఇచ్చే బాధ్యత తనది, పవన్ కల్యాణ్, బీజేపీది అని చంద్రబాబు స్పష్టం చేశారు.

సీమకు కొత్త ఎనర్జీ ఇస్తా...

రాయలసీమకు డిఫెన్స్, స్పేస్ సిటీ, ఏరో స్పేస్, సెమీ కండక్టర్, ఎలక్ట్రిసిటీ, ఆటో మొబైల్స్ పరిశ్రమలు వస్తాయన్నారు. డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. సీమను ఎనర్జీ హబ్‌గా మారుస్తామన్నారు. ఎవరు అడ్డొచ్చినా సీమ అభివృద్ధి ఆగదన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, స్టీల్ ప్లాంట్లను అభివృద్ధి చేయడంతోపాటు హార్టికల్చర్ హబ్‌గా మార్చే బాధ్యత తమదన్నారు. తనకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాష్ట్రాభివృద్ధి ధ్యాస తప్ప.. మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి మంచి చేయాలనే తమ సంకల్పానికి అండగా నిలుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు అన్నారు. కేంద్రం దసరాకు కానుకగా పన్నులు తగ్గిస్తోందన్నారు. వస్తువుల ధరలు తగ్గించి మనకు అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. ఈ విషయంలో తాను ప్రధాని మోదీని అభినందిస్తున్నానని తెలిపారు.



మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

జగన్‌కు సవాల్..

వైసీపీ నాయకులు అసెంబ్లీకి రాకుండా ఫేక్ ప్రచారాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఫేక్ ప్రచార ఆఫీసులు పెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. ఒకాయన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరుతున్నారనీ, అది తాను ఇచ్చేది కాదన్నారు. ప్రజలు ఇచ్చేదన్నారు. సీఎం పదవి కూడా తనకు ప్రజలే ఇచ్చారన్నారు. ఇలాంటివారు రాజకీయాలకు అర్హులా అంటూ ప్రశ్నించారు. జగన్‌కు ప్రజలంతా క్లాస్ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష హోదా అడక్కుండా ఆయన అసెంబ్లీకి రావాలని సూచించారు. శాసనసభకు రాకుండా రప్పా.. రప్పా.. అంటూ రంకెలేస్తున్నారన్నారు. ఆయన రంకెలేస్తే... చూస్తూ ఊరుకోడానికి ఇక్కడున్నది ఎవరో కాదనీ, సీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఆడబిడ్డలను అవమానిస్తే... 5 నిమిషాల్లో అలాంటి వాళ్ల చొక్కా పట్టుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారంటూ హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో ఏం జరిగిందో జగన్‌కు తెలుసన్నారు. రప్పా.. రప్పా.. అనడంతో ప్రజలు బెండు తీశారనీ, ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలంటూ హెచ్చరించారు. వైసీపీది ధృతరాష్ట్ర కౌగిలి అనీ, ఎవరైనా ఏమారితే... దానికి బలైపోతారని సూచించారు.

జీఎస్టీ తగ్గింపుతో ఊరట

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో సామాన్యుడికి ఊరట కలిగినట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పేదలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు చేపట్టినట్లు వారు తెలిపారు. జీఎస్టీ తగ్గింపులపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఉదయం బీజేపీ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన ప్రజలతో ముఖాముఖీ నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి, కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, నాయకులు చిరంజీవిరెడ్డి, గుడిసె దేవానంద్, రఫీ, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శభాష్ నవని



నవనితో కలిసి మొక్కలు నాటుతున్న బీజేపీ నేతలు

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ ప్రారంభించిన పేడ్ మా కే నామ్ స్ఫూర్తితో ఆరేళ్ల చిన్నారి నవని 358 మొక్కలు నాటడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో వారు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్ కూతురు కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని నవనిని ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నవని డైరీలో వారు అభినందనలతో తమ సందేశాన్ని రాశారు. అనంతరం నవనితో కలిసి ఆర్ట్స్ కళాశాలలో తల్లి పేరుతో మొక్కలు నాటారు.

ఎట్లున్నావ్ మిత్రమా..?

మిత్రుడికి విజయనగరం ఎంపీ కలిశెట్టి పలకరింపు

గాండ్లపెంట, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): 'ఏం మిత్రమా..! ఎట్లున్నావ్? చాలాకాలమైంది నిన్ను కలిసి, మాట్లాడి' అంటూ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గాండ్లపెంటకు చెందిన సుబహాన్‌ను పలకరించారు. సుబహాన్ శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో సెరికల్చర్ విభాగంలో ఉద్యోగం చేసేవారు. ఆ సమయంలో కలిశెట్టితో స్నేహం ఏర్పడింది. ఐదారేళ్ల కిందట సుబహాన్ హిందూపురానికి బదిలీపై వచ్చి ఇక్కడే రిటైర్డ్ అయ్యారు. అనంతరం సొంతూరు గాండ్లపెంటలో ఇల్లు కట్టుకుని నివసిస్తున్నాడు. ఈనేపథ్యంలో అనంతపురంలో నిర్వహించిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ కలిశెట్టి తన మిత్రుడైన సుబహాన్ ఇంటికి బుధవారం ఉదయం వెళ్లాడు. ఈ సందర్భంగా ఎంపీకి ఘన స్వాగతం లభించింది. అనారోగ్యంతో బాధపడుతున్న సుబహాన్ తమ్ముడు తాజుద్దీన్‌ను ఎంపీ పరామర్శించారు. అనంతరం ఆయన సూపర్‌సిక్స్ సభకు తరలి వెళ్లారు. ఎంపీని కన్వీనర్ కొండయ్య, ఎంపీపీ సోముశేఖర్‌రెడ్డి, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మహమ్మద్‌అలీ, ముక్తియార్, తదితరులు కలిశారు.



ఎంపీ అప్పలనాయుడును సత్కరిస్తున్న దృశ్యం

బీవీకి చంద్రబాబు ప్రశంస

అనంతపురం ప్రెస్‌క్లబ్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ ఏర్పాట్ల నుంచి విజయవంతందాకా మీడియాను చక్కగా సమన్వయం చేసుకున్న టీడీపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడును ముఖ్యమంత్రి చంద్రబాబు సభా వేదికపై ప్రశంసించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు బీవీ కృతజ్ఞతలు తెలిపారు.



చంద్రబాబుకు నమస్కరిస్తున్న బీవీ వెంకటరాముడు

డీఎస్సీలో మరో ట్విస్ట్..!

(5వ పేజీ తరువాయి)

అభ్యర్థులకు సమాచారం చేరవేశారు.

పెళ్లయినా తండ్రి పేరుతోనే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు

జాబితా మేరకు జిల్లాలో అన్ని కేడర్ పోస్టులకు సంబంధించి 138 మంది ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు సమర్పించారు. వారి సర్టిఫికెట్లను ప్రత్యేక కమిటీలతో రీవెరిఫికేషన్ చేయించారు. ఇందులో సుమారు 20 మంది మహిళా అభ్యర్థుల ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లపై తకరారు ఏర్పడింది. వీరందరు ఈ జిల్లావాసులే. ఇక్కడే చదువుకున్నారు. చదువు ఆధారంగా లోకల్ కింద డీఎస్సీ రాశారు. ఎంపిక జాబితాలో ఈడబ్ల్యూఎస్ కింద ఉన్నారు. రీవెరిఫికేషన్‌లో వీరందరికీ పెళ్లయిందని గుర్తించారు. తండ్రి పేరునే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సమర్పించారు. వివాహం కావడంతో తండ్రి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సరిపోదని, భర్త ఏ జిల్లాలో ఉన్నా అక్కడి రెవెన్యూశాఖ జారీ చేసిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఉండాలని రాష్ట్ర విద్యాశాఖాధికారులు ఆదేశాలు ఇచ్చారు. దీంతో జిల్లాలో రీవెరిఫికేషన్‌లో భర్త కుటుంబం నుంచి కాకుండా తండ్రి పేరునే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ పెట్టిన 20 మంది మహిళా అభ్యర్థులకు.. భర్త పేరున ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తీసుకు రావాలని సమాచారం పంపారు. అక్కడ భర్త కుటుంబం ఉన్నతంగా ఉంటే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ వచ్చే అవకాశం ఉండదు. అపుడు ఈ అభ్యర్థులు ఎంపికను తిరస్కరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఆయా అభ్యర్థుల్లో టెన్షన్ పట్టుకోగా.. వారి తర్వాతి స్థానంలో ఉన్న అభ్యర్థులు తమకు అవకాశం వస్తుందేమోనని ఆత్రుతగా చూస్తున్నారు.

సత్యసాయి శత జయంతికి రైళ్లు

(5వ పేజీ తరువాయి)

నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ (12647) 16 నుంచి 30వ తేదీ వరకూ రెండు నిమిషాలపాటు ఆపుతారు.

సత్యసాయి స్టేషన్ మీదుగా..

పెనుకొండ-హిందూపురం మీదుగా వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నవంబరులో ధర్మవరం-ఎస్ఎస్‌పీఎన్-హిందూపురం మీదుగా మళ్లిస్తారు. కాచిగూడ-యశ్వంతపూర్ (20703) ఎక్స్‌ప్రెస్, దీని తిరుగు ప్రయాణపు రైలు (20704) నవంబరు 15 నుంచి 30వ తేదీ వరకూ మళ్లిస్తారు. యశ్వంతపూర్-ధన్‌బాద్ ఎక్స్‌ప్రెస్ (06563) 15 నుంచి 29వ తేదీ వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును 17 నుంచి 24 వరకూ, యశ్వంతపూర్-యోగ్ నగరి హృషికేశ్ ఎక్స్‌ప్రెస్‌ను (06597) 13వ తేదీ నుంచి 27 వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును (06598) 15 నుంచి 29వ తేదీ వరకూ మళ్లిస్తారు. హుబ్లీ-రాక్సెల్ (07357) ఎక్స్‌ప్రెస్‌ను 15 నుంచి 29 వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును (07358) 18 నుంచి 25వ తేదీ వరకూ, యశ్వంతపుర్-ఢిల్లీ సరాయ్ రోహిల్లా ఎక్స్‌ప్రెస్‌ను (12213) 15 నుంచి 29వ తేదీ వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును (12214) 17 నుంచి 24వ తేదీ వరకూ మళ్లిస్తారు. బెంగళూరు-భగత్‌కీ కోఠీ ఎక్స్‌ప్రెస్‌ను (16533) 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకూ, బెంగళూరు-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్‌ను (16532) 14 నుంచి 28వ తేదీ వరకూ, బెంగళూరు-బీదర్ ఎక్స్‌ప్రెస్‌ను(06539) 14 నుంచి 30వ తేదీ వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును (06540) 15 నుంచి 20 వరకూ, మైసూరు-హుబ్లీ (16591) ఎక్స్‌ప్రెస్‌ను, దీని తిరుగు ప్రయాణపు రైలును(16592) 15వ తేదీ నుంచి 30 వరకూ, గోరఖ్‌పూర్-యశ్వంతపూర్(15023) ఎక్స్‌ప్రెస్‌ను 18 నుంచి 25 వరకూ మళ్లిస్తారు. పూరి-యశ్వంతపూర్ (22883) ఎక్స్‌ప్రెస్‌ను 14 నుంచి 28వ తేదీ వరకూ, సంత్రగాచి-యశ్వంతపూర్ (02863) ఎక్స్‌ప్రెస్‌ను 13 నుంచి 27వ తేదీ వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును(02864) 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ, కోయంబత్తూరు-రాజ్‌కోట్ (16613) ఎక్స్‌ప్రెస్‌ను 16 నుంచి 30వ తేదీ వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలును(16614) 14వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ మళ్లిస్తారు. హజ్రత్ నిజాముద్దీన్-కోయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్‌ను (12648) నవంబరు 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకూ సత్యసాయి ప్రశాంతి నిలయం-హిందూపురం స్టేషన్ మీదుగా మళ్లిస్తారు.

టమోటా కిలో రూ.17

అనంతపురం రూరల్, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి):కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో బుధవారం టమోటాలు కిలో గరిష్ఠంగా రూ.17తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అదే విధంగా కనిష్ఠ ధర రూ.10 సరాసరి ధర రూ.14తో విక్రయాలు జరిగాయన్నారు. మార్కెట్‌కు 1650టన్నుల టమోటాలు వచ్చినట్లు చెప్పారు.

చీనీ టన్ను రూ.16 వేలు

అనంతపురం రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నగరంలోని అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.16,500లతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఇన్‌చార్జి కార్యదర్శి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్ తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.8వేలు, సరాసరి ధరరూ.12వేలు పలికాయన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర:7382114647

AJA- 246592

ఉచిత విద్యావకాశాలు

ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి B.Sc (Nursing). B.Sc (MLT),BPT (ఫీజీఒథెరపీ) GNM (Nursing) DMLT (ల్యాబ్‌టెస్ట్ కోర్సు) Goverment సీట్స్‌కి అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర: జి.మురళి,అనంతపురం సెల్ :9030661651.

AJA- Sathish

ఒకే సంవత్సరంలో ఇంటర్

దూరవిద్య ద్వారా ఒకే సం॥లో 10th, ఇంటర్, డిగ్రీ (3YS) పీజీ(2YS) అన్ని గ్రూపులు EM/TM 14 సం॥ పై బడిన వారు SSC కి అర్హులు. శ్రీ సత్య సాయి కోచింగ్ సెంటర్, ATP. Cell;9490624642.

AJA-246595

WANTED TRAINED TEACHERS

To Teach in 6 to 9th (EM) classes For ENGLISH, MATHS Subjects. And also Computer faculty & office works. T.A. Extra For Daily Travelling 25 To 30 KM. Contact: VIGNAN EM HIGH SCHOOL, SOMANDEPALLI, NEAR PENUKONDA, SRI SATHYA SAI DIST. A.P. 8309913221,9347986668.

AJA -237694

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ చిన్న ప్రకటన పెద్ద స్పందన

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సూపర్ సిక్స్ జెండాల రెపరెపలు..

● జెండాలు ఊపి జనాన్ని ఉత్సాహపర్చిన అధినేతలు



సూపర్ సిక్స్ - సూపర్ హిట్ జెండాలు ఊపుతున్న కూటమి పార్టీల అధినేతలు

అనంతపురం అర్బన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) : సూపర్ సిక్స్ - సూపర్ హిట్ జెండాలు బహిరంగ సభలో రెపరెపలాడాయి. నగరంలోని శ్రీనగర్ కాలనీ జీఎంఆర్ ఇంద్రప్రస్థ మైదానం ఇందుకు వేదికైంది. బహిరంగ సభ వేదిక పైకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రాగానే ప్రజలకు అభివాదం చేశారు. అక్కడే ఉన్న కూటమి నాయకులను ఆప్యాయంగా పలకరించారు. ఇదే క్రమంలో సభా వేదికకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై సూపర్ సిక్స్ జెండాలు ఊపుతూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. కూటమి పార్టీల అధినేతలు జెండాలు ఊపగా.. సభా ప్రాంగంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ చేతుల్లోని జెండాలను ఊపుతూ.. ఈలలు. కేకలు వేస్తూ జై కొట్టడం కనిపించింది.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి


నార్పలలో నివాళులర్పిస్తున్న రజక వృత్తిదారుల సమైక్య సభ్యులు

నార్పల/గార్లదిన్నె, సెప్టెంబరు10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని మండలకేంద్రంలోని గంగమ్మ ఆలయంలో బుధవారం మండలరజక వృత్తిదారుల సమైక్య సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభ్యులు పెద్ద బయన్న, నారాయణప్ప, శ్రీనివాసులు, పాపన్నకుమార్, ఎర్రనాగప్ప, వెంకటనారాయణ, రాఘవ, వీర నారప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే గార్లదిన్నె మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయం కూడా చాకలి ఐలమ్మ వర్థంతిని నిర్వహించారు. రజక వృతిదారుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీనివాసులు, సభ్యుడు చిన్న అంజనేయులు, మురళి, నవీన్, సత్యనారాయణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సభలో పరిటాల శ్రీరామ్ చొరవ

లక్షన్నర మందికి పండ్లు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు పంపిణీ


పండ్లు, బిస్కెట్‌పంపిణీ చేస్తున్న పరిటాల టీం సభ్యులు

అనంతపురంరూరల్/రాప్తాడు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభలో టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ చొరవ చూపారు. సభకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. వారు ఇబ్బంది పడకుండా శ్రీరామ్ తన వంతు సాయం చేశారు. లక్ష యాభై వేల మందికి సరిపడేలా నాలుగు రకాల పండ్లు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సభా వేదిక, చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు బెంగళూరు- హైదరాబాద్ హైవే ప్రాంతాల్లో పంపిణీ కనిపించింది. 15బృందాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

సూపర్ సిక్స్ సభ రాష్ట్ర చరిత్రలో మైలురాయి


సూపర్ సిక్స్ సభలో ఆలం, శ్రీధర్ చౌదరి, రామలింగారెడ్డి తదితరులు

బుక్కరాయసముద్రం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సూపర్‌సిక్స్ సభ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి అన్నారు. సభలో వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభలో పాల్గొని ప్రభుత్వానికి తమ మద్దతు తెలిపేందుకు లక్షలాది మంది తరలివచ్చారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ పాల్గొన్నారు.

మహిళల సంబరం


జెండాలు ఊపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్న చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి మహిళలు

రాప్తాడు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల పట్ల మహిళలు సంబరం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలో బుధవారం జరిగిన సూపర్ సిక్స్ సభకు ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటూ చుట్టుపక్కల జిల్లాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, ఇతర పథకాలు వర్తించడం పట్ల వారిలో సంతోషం వెల్లువిరిసింది.

రైతు సంక్షేమం చంద్రబాబుతోనే ..

రాప్తాడు: సీఎం చంద్రబాబుతోనే రైతుల సంక్షేమం సాధ్యమని ఉరవకొండ నియోజకవర్గం కొర్రకోడు గ్రామానికి చెందిన రైతులు నల్లప్పనాయుడు, ఆంజినేయులు, వెంకటనాయుడు, ధనుంజయ సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలో జరిగిన సభలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఏడాదిలోపే అన్నదాత సుఖీభవ మొదటి విడుత నిధులు జమ చేశారన్నారు. సబ్సిడీతో డ్రిప్పు కూడా అందిస్తున్నారన్నారు. ప్రతి ఏడాది చెరువులకు నీరు అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. రైతు కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు చంద్రబాబే అని కొనియాడారు.

దివ్యాంగ జంటకు ప్రేమ పెళ్లి

అనంతపురం విద్య, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రేమించుకున్న ఇద్దరు దివ్యాంగుల పెళ్లికి ఆ కుటుంబాలు అంగీకరించకపోవడంతో ఎట్టకేలకు ఒప్పించి ప్రేమపెళ్లి జరిపించారు. కూడేరుమండలం కొర్రకోడుగ్రామానికి చెందిన అల్లావుద్దీన్‌అనే దివ్యాంగుడు నార్పలమండలం వెంకటాంపల్లికి చెందిన దివ్యాంగురాలు ఈశ్వరమ్మ ప్రేమించుకున్నారు. ఇద్దరు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకోగా, ఆకుటుంబాల పెద్దలు ఒప్పుకోలేదు. ఈవిషయం దివ్యాంగుల పోరాట సమితి నేతల దృష్టికి ప్రేమికులు తీసికెళ్లారు. ఆసంఘంనాయకులు ఆరెండు కుటుంబాల పెద్దలను కలిసి మాట్లాడి పెళ్లికి ఒప్పించారు. దీంతో బుధవారం అనంతపురంరూరల్‌మడలం కురుగుంట గ్రామంలో దివ్యాంగుల అసోసియేషన్,కుటుంబాల పెద్దలసమక్షంలో సాంప్రదాయబద్ధంగా పెళ్లి జరిపించారు.


సభలో ఎండతాకిడికి చీర కొంగును , జెండాలను అడ్డు పెట్టుకుని కూర్చున్న మహిళలు..


అధినేతలు రావడంతో చైర్లు ఎక్కి కేరింతలు కొడుతున్న మహిళలు

సూపర్ సిక్స్ సభ.. సూపర్ సక్సెస్

● భారీగా తరలివచ్చిన జనం
● మహిళలు సైతం పెద్దఎత్తున రాక
● కూటమి పార్టీల అధినేతలను చూడడానికి ఎండను కూడా లెక్కచేయని వైనం


సభకు భారీగా హాజరైన మహిళలు

అనంతపురం న్యూటౌన్/రాప్తాడు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నగరంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ .. సూపర్ హిట్ సభ సూపర్ సక్సెస్ అయింది. ఈ సభకు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. మిట్ట మధ్యాహ్నం కావడంతో ఎండ అధికంగా ఉన్నప్పటికీ వారు లెక్కచేయలేదు. కూ టమి పార్టీల అధినేతలను చూడడానికి, వారి ప్రసంగాన్ని వినడానికి పార్టీల జెండాలను, తమ చీర కొంగును రక్షగా తలపై కప్పుకుని ఓపిగ్గా ఉండిపోయారు. తర్వాత కొద్దిసేపటికి ఒకే సారి సీఎం చంద్రబాబు , ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రావడంతో వారి సం బరం అంబరమంటింది. జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్, జైజై కూటమి అంటూ జెండాలతో కేరింతలు కొట్టారు. అంతటితో ఆగకుండా వారు కూర్చున్న కుర్చీలను ఎక్కి వారి అభిమాన నాయకులను చూసే ప్రయత్నం చేశారు. వారితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిగతా జనం సైతం అభిమాన నాయకులను కల్లారా చూసుకోవడానికి ఎగబడ్డారు. ఒక్కసారిగా వెనక గ్యాలరీల్లో నుంచి వీవీఐపీ, వీఐపీ గ్యాలరీల్లోకి వెళ్లడానికి ప్రయత్నించారు. అంతలోనే పోలీసులు వారిని అదుపు చేశారు. ఎలాంటి సమస్యలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు చేపట్టారు.

ఉద్యోగాలకు 12మంది ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన వారితో పల్లె కిశోర్ రెడ్డి

అనంతపురంరూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలమూరు రోడ్డులో గల వీవీకేకే ఐటీలో గత మంగళవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 12మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు శ్రీబాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిశోర్‌రెడ్డి బుధవారం పేర్కొన్నారు. కియా మోటార్స్‌కు అనుబంధమైన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఎన్‌వీహెచ్ ఇండియా ఈ ప్రాంగణ నియామకాలు చేపట్టిందన్నారు. ఇందులో 100మంది బీటెక్, డిప్లొమా విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఆన్‌లైన్ రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూల అనంతరం 12మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. వార్షిక వేతనం రూ.2.4లక్షలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ విభాగం డీన్ భానుకిరణ్, సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ మల్లికార్జున, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'పాడి రైతుల సంక్షేమమే సంగం డైయిరీ లక్ష్యం'


మాట్లాడుతున్న సంఘం డైయిరీ చైర్మన్ ధూళిపాళ నరేంద్రకుమార్

అనంతపురంరూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పాడిరైతుల సంక్షేమమే సంగం డెయిరీ లక్ష్యమని డెయిరీ చైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. మండలంలోని మన్నీల గ్రామంలో గత మంగళవారం సంగం డెయిరీలో పాడి రైతులు, పాలసేకరణ ప్రతినిధుల అవగాహన సదస్సు జరిగింది. ఇందులో ధూళిపాళ నరేంద్రకుమార్ పాల్గొని మాట్లాడారు. పాడిరైతుల అభివృద్ధికి డెయిరీ ఎల్లవేళలా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు, నాణ్యమైన పశుదాణా, మని రల్ మిక్చర్ అందిస్తున్నట్లు తెలిపారు. డెయిరీ ఆర్‌ఎం వెంకటేశ్వర్లు డెయిరీ అందిస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ సురేష్, పశువైద్యాధికారిని ఉష, సర్పంచు త్రిలోక్‌నాయుడు, డెయిరీ జోనల్ మేనేజర్స్ రావి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆటోల ర్యాలీ


కమలానగర్‌లో ర్యాలీకి సిద్ధంగా ఉన్న ఆటోలు

అనంతపురం ప్రెస్‌క్లబ్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నగరంలో నిర్వహించిన సూపర్‌సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభకు పలువురు ఆటోవాలాలు ర్యాలీగా చేరకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల జెండాలతో ఆటోలను ముస్తాబు చేసుకుని బహిరంగ సభ వద్దకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా కూటమిశ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున సభకు వెళ్లడంతో మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి నగరంలోని పలు ప్రాంతాల్లో జన సంచారం కనిపించలేదు. పలు రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ముఖ్యంగా రామ్‌నగర్‌లోని మెయిన్ రోడ్డు, శ్రీనగర్ కాలనీ రోడ్డు, రుద్రంపేట సర్కిల్, మారుతీనగర్ రోడ్డులలో జనసంచారం లేక నిశ్శబ్ద వాతావరణాన్ని తలిపించాయి.

మహిళా నేతల ముచ్చట్లు


చర్చలో మంత్రి సవిత, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, సింధూరరెడ్డి, అఖిల ప్రియ తదితరులు

అనంతపురం రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభలో మహిళా ప్రజాప్రతినిధులందరూ ఒకచోట చేరి ముచ్చట్లు పెట్టడం ఆసక్తిగా నిలిచింది. రాష్ట్ర మంత్రి సవిత, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, అఖిల ప్రియతోపాటు పలు కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు ఒకచోట కూర్చొని పలు అంశాలపై చర్చించుకోవడం కనిపించింది.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


అలరిస్తున్న జానపదకళాకారులు

అనంతపురం టౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సభ వద్ద వివిధ కళాబృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ కళాకారులు జానపద నృత్యాలు, వెస్టర్న్ డ్యాన్సులు, నాటకం, ప్రత్యేక స్కిట్‌లతో వీక్షకులను ఉర్రూతలూగించారు. అలాగే తెలుగుదేశం సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన దగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరిస్తూ ప్రత్యేక స్కిట్‌తో అలరించారు.

జేఎన్‌టీయూ ఇంజనీరింగ్‌లో ప్రాంగణ నియామకాలు

అనంతపురంరూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మేథా సర్వోడ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఇందులో ట్రిపుల్ ఈ, మెకానికల్, ఈసీఈ, ఇంజనీరింగ్ విద్యార్థులు 118మంది హాజరయ్యారు. వారికి సంస్థ సభ్యులు రాత పరీక్షను నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధి బిందు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ప్రాంగణ నియామకాల అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

రామగిరి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్యసమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ బాలకృష్ణుడు, ఎంపీపీ కర్రెన్న బుధవారం సంయుక్తప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అదికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

డీసీఎంకు పెండ్యాల శ్రీలత ఘనస్వాగతం


పవన్‌కళ్యాణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న పెండ్యాల శ్రీలత

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ సభలో పాల్గొనడానికి జిల్లా కేంద్రానికి వచ్చిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ఆ పార్టీ రాయలసీమ రీజనల్ మహిళ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఘన స్వాగతం పలికారు. సభవద్దకు వస్తున్న ఆయన్ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

బీజేపీతోనే బీసీలకు ఉపరాష్ట్రపతి పదవి

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతిగా బీసీ వర్గానికి చెందిన రాధాకృష్ణను ఎన్నుకోవడం బీజేపీతోనే సాధ్యమైందని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగేంద్రకుమార్ తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజా స్వామ్యం, సామాజిక న్యాయం ఉపరాష్ట్రపతి బాధ్యతలలో ప్రధానమైనవని.... అయితే కాంగ్రెస్ పార్టీ ఈ బాధ్యతలను రాజకీయ కోణంలో చూడడం బాధాకరమన్నారు. సామాజిక న్యాయం పట్ల నెహ్రూ కుటుంబానికి ఉన్న హేళన భావాన్ని రాహుల్‌గాంధీ కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ సమాజానికి దేశ అత్యున్నత పదవుల్లో ప్రాతానిథ్యం రావాలనే ఆకాంక్షలను బీజేపీ నెరవేరుస్తోందన్నారు. ఉపరాష్ట్రపతిగా చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం దేశ ప్రజాస్వామ్యానికి ఒక పండుగ రోజని, సమాజ వాణి, హక్కులు, గౌరవం ప్రతిధ్వనించేలా పనిచేయాలని బీజేపీ ఆశిస్తోందని తెలిపారు.

అనంతకు దేశవ్యాప్త ఖ్యాతి: ఎమ్మెల్యే దగ్గుపాటి


సీఎంకు నాగలిని అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కరువునేల అనంతపురం జిల్లాకు దేశవ్యాప్త ఖ్యాతి దక్కిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. నగరంలో బుధవారం జరిగిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్‌సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ఆయన ఘనస్వాగతం పలికారు. అనంతరం వారిని సత్కరించారు. సీఎంకు నాగలిని, డిప్యూటీ సీఎంకు దేవుళ్ల చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. తర్వాత మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇంతటి బృహత్తరమైన సభను అనంతలో నిర్వహించే అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. సభకు లక్షలాది మంది ప్రజలు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సభ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా అనంతపురం పేరు మారుమ్రోగిందని ఆయన పేర్కొన్నారు.

సీఎంకు ఎంపీ అంబికా జ్ఞాపిక అందజేత


సీఎంకు వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందజేస్తున్న ఎంపీ

అనంతపురం క్రైం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) : సూపర్‌సిక్ సభలో సీఎం చంద్రబాబుకు అనంతపురం ఎంపీ అంబికా జ్ఞాపిక అందజేశారు. సభా వేదికపై ఉన్న ఆయన ఎంపీ పూల హారం వేసి వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అందించారు. తర్వాత ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఉన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఎంపీ మర్యాదపూర్వకంగా కలిశారు.

పల్లె ఇంటికి మంత్రి సంధ్యారాణి


మంత్రికి ఎమ్మెల్యే సింధూరరెడ్డి సారె

అనంతపురం రూరల్,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలమూరురోడ్డులో గల పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి నివాసానికి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి గు మ్మడి సంధ్యారాణి వెళ్లారు. ఆమె తోపాటు ఎమ్మెల్సీ గ్రీష్మ, ఎమ్మెల్యేలు నాగప్రభ, భూమ అఖిల ప్రియా, బండారు శ్రావణిశ్రీ వెళ్లారు. వారికి పల్లె కిశోర్‌రెడ్డి, సింధూరరెడ్డి దంపతులు స్వాగతం పలికారు. తేనీటి విందు ఏర్పాటు చేసి పసుపు, కుంకుమ సారే అందజేశారు.

సభ విజయవంతంపై ఎమ్మెల్యే హర్షం

శింగనమల,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభ చరితలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. సభలో ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు తరలిరావడం అనందంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు అధికంగా తరలివచ్చారన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే కూటమి పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారనే విషయం అర్థమవుతోందని ఆమె పేర్కొన్నారు.

మహిళలకు భోజన ప్యాకెట్ల అందజేత

నార్పల,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): అనంతపురంలో బుధవారం జరిగిన సూపర్ సిక్స్ సభకు హాజరైన మండలంలోని డ్వాక్రా మహిళలకు టీడీపీ నాయకులు ఆలం నరసానాయుడు, ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో తెలుగు మహిళలు భోజనం ప్యాకెట్లను అందజేశారు. ప్రతిగ్రామానికి చెందిన మహిళలకు వాటిని అందించారు.

గ్రామీణాభివృద్ధికి ఊతం

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు ప్రమోషన్‌లు కల్పించడంతో గ్రామీణాభివృద్ధికి ఊతం లభించినట్లేనని ఆలిండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ బుధవారం పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీరాజ్ శాఖలో పేరుకుపోయిన ఉద్యోగుల పదోన్నతులను, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాన్ చొరవతో కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

మధ్యప్రదేశ్ జట్టు విజయపరంపర

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్ జట్టు విజయపరంపర కొనసాగిస్తోంది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్డీటీ స్టేడియంలో నేషనల్ ఇన్విటేషనల్ అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో మధ్యప్రదేశ్ జట్టు, ప్రెసిడెంట్ లెవెన్ జట్లు తలపడగా...మొదట బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 7వికెట్లు 272పరుగులు చేసింది. ఇందులో బ్యాటర్లు హర్షిత్‌దుబే 136, మనల్‌చౌహాన్ 35 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన ప్రెసిడెంట్ జట్టు 24.3ఓవర్లలో 154పరుగులకు ఆలౌట్ అయ్యింది. మధ్యప్రదేశ్ బౌలర్లు ఆయూష్ హ్యాట్రిక్ వికెట్లు తీయగా, మనల్‌చౌహాన్ 3వికెట్లు తీసి జట్టుకు 128పరుగుల తేడాతో హ్యాట్రిక్ విజయాన్నందించారు. అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో బరోడా, సెక్రెటరీ లెవన్ జట్లు తలపడగా... మొదట బ్యాటింగ్ చేసిన ఏసీఏ సెక్రటరీ జట్టు 49.4ఓవర్లలో 252పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన బరోడా జట్టు 47.3ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించి విజయాన్ని అందుకుంది. బ్యాటర్ విశ్వాస్‌పటే 64, సుమిత్‌రతి 54, పీయూష్‌యాదవ్ 70 పరుగులు చేసి జట్టుకు 6వికెట్ల తేడాతో విజయాన్ని అందించారు. జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి పోటీలను పర్యవేక్షించారు.

సభకు భారీగా తరలిన కూటమి శ్రేణులు

న్యూస్ నెట్‌వర్క్(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్- సూపర్ హిట్ బహిరంగ సభకు అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల నియోజకవర్గాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల నుంచి బస్సులతో పాటు వివిధ వాహనాల్లో ఎంతో ఉత్సాహంతో బయలుదేరి వెళ్లారు. మహిళలు సైతం భారీగా తరలారు. వారందరికీ వాహనాలతో పాటు భోజనాలు, తాగునీటి సౌకర్యాలను ప్రజాప్రతినిదులు, నాయకులు ఏర్పాటు చేశారు.


సభకు రాప్తాడు నుంచి బస్సులో బయలుదేరేందుకు సిద్ధమైన కూటమి శ్రేణులు, ప్రజలు


అనంతపురంరూరల్ మండలం కొడిమి నుంచి ..


బీకేఎస్ మండలం కొర్రపాడు నుంచి ..


రామగిరి మండలం కానగులకుంట నుంచి ..


గార్లదిన్నె నుంచి ..


శింగనమల మండలం గుమ్మేపల్లి నుంచి ..


సభకు వెళ్తున్న వారికి ఆత్మకూరులో భోజన వసతి కల్పిస్తున్న టీడీపీనాయకులు

సూపర్ సక్సెస్

- భారీగా పాల్గొన్న అభిమానులు
- గ్రామాల నుంచి తరలిన శ్రేణులు
- సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యేలు

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్ : అనంతపురంలో బుధవారం నిర్వహించిన సూపర్‌సిక్స్ ... సూపర్‌హిట్ సభకు ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి, రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ తరలివచ్చారు. గ్రామగ్రామాల నుంచి ఆయా ఎమ్మెల్యేలు బస్సులు ఏర్పాటు చేశారు. వచ్చిన కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా భోజనం, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించారు. ఒక్కో మండలం నుంచి కేవలం ఆర్టీసీ బస్సులే కాకుండా.. ప్రైవేట్, వ్యక్తిగత వాహనాల్లోనూ నాయకులు, కార్యకర్తలు తరలించారు. స్త్రీశక్తి పథకం నుంచి లబ్ధి పొందుతున్నామనే భావనతో అనేక మంది మహిళలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి తరలివచ్చారు.


విడపనకల్లు: వేల్పుమడుగు నుంచి బయలుదేరిన టీడీపీ నాయకులు


విడపనకల్లు: వి.కొత్తకోటలో టీడీపీ నాయకులు


పామిడి వద్ద ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఏర్పాటు చేసిన శిబిరంలో భోజనం చేస్తున్న అభిమానులు


వజ్రకరూరు: చాబాల నుంచి తరలివెళ్తున్న టీడీపీ నాయకులు


ఉరవకొండ: పాతపేట నుంచి తరలివెళ్తున్న టీడీపీ నాయకులు


విడపనకల్లు నుంచి బయలుదేరిన టీడీపీ నాయకులు


యల్లనూరు : మండల కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో...


రాయదుర్గం రూరల్ : వేపరాల క్రాస్ వద్ద జెండా ఊపి ప్రారంభిస్తున్న కాలవ భరత్, మండల కన్వీనర్ హనుమంతు


తాడిపత్రి నుంచి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో..


బొమ్మనహాళ్ నుంచి తరలివెళ్తున్న అభిమానులు


పుట్లూరు నుంచి బయలుదేరిన జనసేన నాయకులు


యాడికి నుంచి సభకు వెళుతున్న టీడీపీ నాయకులు


కూడేరు : కమ్మూరు నుంచి తరలివెళ్తున్న శ్రేణులు


కుందుర్పి నుంచి తరలిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు


డి.హీరేహాళ్ నుంచి బయలుదేరిన నాయకులు


కణేకల్లు నుంచి తరలుతున్న తెలుగు తమ్ముళ్లు


గుత్తిరూరల్ : పి.ఎర్రగుడి నుంచి తరలివెళ్తున్న నాయకులు


దుర్గం నియోజకవర్గం నుంచి తరలివెళుతున్న మహిళలు

ఫలించిన ఎమ్మెల్యే అమిలినేని కృషి

కళ్యాణదుర్గం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అనంతపురంలో కూటమి పార్టీలు సమిష్టిగా బుధవారం నిర్వహించిన 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' సభ గ్రాండ్ సక్సెస్ కావడంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కీలకపాత్ర పోషించాడు. ప్రధాన సభ ఏర్పాటు నుంచి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి తరలివచ్చే అభిమానులకు ఎలాంటి అసౌకర్యాలూ కలగకుండా అన్ని ఏర్పాట్లను కల్పించారు. కళ్యాణదుర్గం పట్టణంతో పాటు అనంతపురం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బ్యానర్లు, ఫ్లెక్సీలను అభిమానులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక బస్సులు సీఎం సభకు ఏర్పాటు చేశారు. నియోజకవర్గం నుంచి సుమారు 400 బస్సుల్లో అభిమానులు ఆ సభకు తరలివెళ్లారు. వారందరికీ భోజన, తాగునీటి తదితర సౌకర్యాలు కల్పించారు. సీఎం సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సభలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి తరలివచ్చిన అభిమానులే అధిక సంఖ్యలో కనిపించారని, వారు చూపిన అభిమానం మరువలేనిదని ఎమ్మెల్యే అన్నారు. ఇదే ఉత్సాహంతో పార్టీని మరింత బలోపేతం చేసేదిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.


కళ్యాణదుర్గంలో భోజన ప్యాకెట్లను సమకూర్చుతున్న టీడీపీ మండల కన్వీనర్ గొల్ల వెంకటేశులు

యూరియా వాడకంపై అవగాహన

యాడికి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యూరియా వాడకంపై భూసార సంరక్షణ శిక్షణ కేంద్రం ఏడీఏ విద్యావతి యాడికి, నిట్టూరు గ్రామాల్లో రైతులకు బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. యూరియాను పరిమితంగా వాడడం వల్ల ఖర్చు తక్కువ అవడంతో పాటు భూమి కలుషితం కాదని తెలిపారు. నానో యూరియా వాడకం సులభమని, ఖర్చు కూడా తక్కువ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా, గ్రామ వ్యవసాయ అధికారులు రాంబాబు, నాగలక్ష్మి, రమేష్, యతిషా పాల్గొన్నారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my client M/S Shriram Finance Limited, Chennai, Branch at Kadiri, I issue the following notice to general Public. My clients intends to grant loan **Shaik. Jonnala Shajahan, S/o Shaik. Jonnala Masthan Sab, D.No: 14-39, Bukkapatnam Street,Tadipatri** by keeping the below mentioned property of him, as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgage, Sale agreements, court attachments, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

ITEM No. I: Anantapuram (Dt), tadipatri Sub dt in Tadipatri (Md), Tadipatri patanam 14th ward, Bukkapatnam veedi in L.P. No: 236/78 in 24 plot, **Sy No: 552, 553 pyki.**

Boundaries: **East:** Baseer Ahammed House, **West:** Public Layout Road, **North:** Kattubadi Beeb, **South:** B.S.Jeelan Basha House, **East-West:** 50 Feets, **North-South:** 25 Feets.

Item-II: Anantapuram (Dt), Tadipatri Sub Dist in Tadipatri (Md), Tadipatri Town, Municipality 5th ward, Allahbakash street, Tadipatri, Old D.No: 5/148, New D.No:5/152-2,3 ki

Boundaries: East: Public Road, **West:** Kodur Subbanna's Bayal, **North:** Public Road, **South:** Gandikota Moddeem Saab's house. **East-West:** 12 Feets, **North-South:** 63 1/4 Feets.

Y. Haneef Basha, Advocate, Tadipatri, Cell: 9849453043

వైద్యుడి నియామకం

రాయదుర్గం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డెంటల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న శ్రీలతను పదోన్నతిపై పామిడికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నల్లమడలో పనిచేస్తున్న కేవీ మురళీకృష్ణను పదోన్నతిపై డెంటల్ సర్జన్‌గా ఇక్కడికి బదిలీ చేశారు.


అనంతపురం సభలో సీఎం చంద్రబాబుకు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి దశావతారాల బంగారు కవచ జ్ఞాపికను అందజేశారు. - తాడిపత్రి

పాముకాటుతో యువకుడి మృతి

వివాహమైన నాలుగు నెలలకే విషాదం


రంజిత్ (ఫైల్)

బొమ్మనహాళ్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగదహాళ్ గ్రామానికి చెందిన రంజిత్ (22) పాము కాటుతో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. లింగదహాళ్‌కు చెందిన కృష్ణమ్మ, తిప్పేస్వామి దంపతుల కుమారుడు రంజిత్. ఇతనికి నాలుగు నెలల క్రితం కర్ణాటకలోని కమ్మరచేడు గ్రామానికి చెందిన మహాలక్ష్మితో వివాహమైంది. ఐదు రోజుల క్రితం అనంతపురం సమీపంలోని ఓ తోటలో దానిమ్మ పంట కటింగ్ పనులకు వెళ్లాడు. అక్కడ పాము కాటు వేసింది. అనంతపురం ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని స్వగ్రామానికి వచ్చాడు. స్థానికంగా నాటువైద్యం చేయించుకున్నాడు. మంగళవారం పరిస్థితి విషమించడంతో బళ్లారిలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. వివాహమైన నాలుగు నెలలకే రంజిత్ మృతిచెందడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ కమల్ బాషా తెలిపారు.

ట్రాక్ పరిశీలన

గుంతకల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ ట్రాక్ మోనిటరింగ్ సిస్టం (ఐటీఎంఎస్) సాంకేతిక వ్యవస్థతో గుంతకల్లు డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా గుంతకల్లు నుంచి రేణిగుంట వరకూ రైల్వే ట్రాక్ నాణ్యతను బుధవారం పరిశీలించారు. ట్రాక్‌ను సరిచేయాల్సిన ప్రదేశాలను గుర్తించారు.

భాగవత సప్తాహం ప్రారంభం

యల్లనూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగంపల్లి గ్రామంలో బుధవారం భాగవత సప్తాహం ప్రారంభమైంది. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం లో వారం పాటు ఈ పారాయణం జరుగుతుందని ఆ సమాజ అధ్యక్షుడు రామకంచిరెడ్డి తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

గుంతకల్లుటౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక భాగ్య నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ బుధవారం తనిఖీ చేశారు. ఆయన వెంట వైద్యులు గంగాధర్, హరిత సిబ్బంది ఉన్నారు.

ఐలమ్మకు ఘన నివాళి

తాడిపత్రి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీసర్కిల్‌లో బుధవారం ఆమె చిత్రపటానికి చేతివృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పలువురు నివాళులర్పించారు. తెలంగాణాలో సాయుధ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించిందని స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, నాయకులు శ్రీరాములు, నాగేంద్ర, రంగనాథ్, గురునాథ్, గురుప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఓబులేసు, వీరన్నారాయణ, తిరుపాల్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు పీఎస్ శర్మకు..

కుందుర్పి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, భూపోరాట యోధుడు మార్క్సిస్టు పీఎస్ శర్మ 23వ వర్ధంతి సందర్భంగా స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఇందు లో మండల కార్యదర్శి టీకే శివలింగప్ప, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఎండీ సంజీవప్ప, టీటీ తిరుపాల్, నాగమణి, నాయకులు హరిదాసులు, వై గోపాల్, గిరిజమ్మ పాల్గొన్నారు.

● కళ్యాణదుర్గం: సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు ఆధ్వర్యంలో పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పీఎస్ శర్మ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఇందులో బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజునాయక్, పట్టణ సహాయ కార్యదర్శి బుడేన్, మహిళా సమాఖ్య తాలుకా అధ్యక్షులు లక్ష్మీదేవి, సునీల్, ఏఐఎస్ఎఫ్ నాయకురాలు రజని పాల్గొన్నారు.

రైతుకు అస్వస్థత

గుత్తిరూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన రైతు అరవింద్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. బుధవారం పొలంలో ఆముదం పంటకు పురుగుల మందును పిచికారి చేస్తున్న సమయంలో కళ్ళు తిరిగి... తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బెల్ట్‌షాపు సీజ్

తాడిపత్రి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిసర ప్రాంతాల్లోని పాతకోటలో బెల్ట్‌షాప్‌లో నిల్వ ఉంచిన 20 మద్యం బాటిళ్లను పోలీసులు బుధవారం సీజ్ చేశారు. ముగ్గురిని అరెస్ట్ చేసి.. వారిపై కేసు నమోదు చేశారు.

వ్యక్తి అదృశ్యం


పూల శ్రీనివాసులు

కూడేరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) : అనంతపురం పట్టణానికి చెందిన పూలశ్రీనివాసులు, లలిత దంపతులు ఎనిమిది నెలలు నుంచి స్థానికంగా నివాసముంటున్నారు. లలిత ఉపాధ్యాయురాలుగా, పూలశ్రీనివాసులు తోటమాలిగా ఓ ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం 7 గంటలకు పాఠశాల నుంచి బయలుదేరిన శ్రీనివాసులు ఇంటికి చేరలేదు. లలిత ఫోన్ చేయగా.. స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

యువతి ఆత్మహత్య

డీ.హీరేహాళ్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మడేనహళ్లి గ్రామానికి చెందిన పైయింటి సరోజమ్మ (18) బుధవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పైయింటి మారన్న, మారెక్కకు ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు. రెండో కూతురు సరోజమ్మ ఇంటర్‌తో చదువు ఆపేసి.. ఇంటి వద్ద టైలరింగ్ చేసేది. మారన్న రైతు. వ్యవసాయం పనులు ఎక్కువ కావడంతో టైలరింగ్ పని ఆపేసి పొలానికి రావాలని మారన్న సరోజమ్మకు బుధవారం సూచించాడు. ఆ పనులకు వెళ్లడం ఇష్టంలేని సరోజమ్మ.. ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

లారీడ్రైవర్ మృతి

తాడిపత్రి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అనంతపురం రూరల్‌లో ని చిన్నకుంట గ్రామానికి చెందిన లారీడ్రైవర్ నాగరాజు (40) గుండెపోటుతో బుధవారం మరణించాడు. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల నుంచి అనంతపురానికి శనగ లలోడుతో ఆయన బయలుదేరాడు. బుధవారం తెల్లవారుజామున నిద్రవస్తుండటంతో లారీని మండలంలోని సజ్జలదిన్నె వద్ద ఆపి క్యాబిన్‌లోనే నిద్రపోయాడు. గుండెపోటు రావడంతో అందులోనే మరణించాడు. ఉదయం ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు నాగరాజు కుటుంబానికి విషయాన్ని చేరవేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి చెప్పారు.

గుర్తుతెలియని వృద్ధురాలు...

గుత్తి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి):గుత్తిఆర్ఎస్‌లోని మొయిన్ బజారులో గుర్తుతెలియని వృద్ధురాలు బుధవారం మరణించినట్లు పోలీసులు తెలిపారు. గుత్తిఆర్ఎస్‌లో ఓ అంగడి ఎదురుగా కొన్నేళ్లుగా ఆమె బిక్షాటన చేసుకొంటూ అక్కడే ఉండేది. బుధవారం ఉదయం ఆమె మరణించినట్లు గుర్తించిన స్థానికు లు పోలీసులకు సమచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

